జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 31 | మే | 2025 ◆ పేజీలు : 4



## సింగరేణిలో జూన్ 1 నుండి వనమహోత్సవం

- సింగరేణి వ్యాప్తంగా 675 హెక్టార్లలో నాటనున్న 40 లక్షల మొక్కలు
- "నీటి బిందువు - జలసింధువు" లో ఇప్పటికే పూర్తయిన
- 48 నూతన చెరువుల నిర్మాణం.. 25కి పైగా చెరువుల్లో పూడిక తీత
- మరో వారంలో మిగిలిన చెరువులు పూర్తిచేయాలి
- సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ,మే 30, ప్రజాజ్యోతి :** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జూన్ 1వ తేదీ నుంచి సింగరేణి వ్యాప్తంగా పెద్ద ఎత్తున వన మహోత్సవ కార్యక్రమాలను చేపట్టాలని

మిగతా 2 లో...



## లాభదాయక వ్యవసాయానికి...
# ప్రభుత్వం చేయూత

- రైతులకు మేలు చేసేందుకు వెనకడుగేసే ప్రసక్తే లేదు... ఏమ్ఎల్ఏ జారే ఆదినారాయణ
- రైతులకు 50 శాతం సబ్సిడీ తో విత్తనాలు పంపిణీ చేసిన ఏమ్ఎల్ఏ జారే

**అశ్వారావుపేట, మే 30, ప్రజాజ్యోతి:** వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చేయుట అందిస్తుందని రైతులకు మేలు చేసే విషయంలో ఎంత కష్టానికి అయినా వెనకడిగేసే ప్రసక్తే లేదని అశ్వరావుపేట శాసనసభ్యులు ఆది నారాయణ అన్నారు. గురువారం అశ్వారావుపేట ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మండలంలోని రైతులకు ప్రభుత్వం అందిస్తున్న 50 శాతం సబ్సిడీతో జనుము, జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూసారంపై దృష్టి పెట్టి పెంచడం వలన పెట్టుబడి ఖర్చులు తక్కువ అవుతాయని, అప్పుడు వ్యవసాయం లాభసాటిగా మారుతుందన్నారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు రైతుకు అండగా నిలబడేందుకు ప్రభుత్వం ఇన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తుందని అధునాతన పద్ధతులను రైతులు కూడా అందిపుచ్చుకోవాలన్నారు. నకిలీ విత్తనాలతో

మిగతా 2 లో...



## ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పంపిణీ

- ఉపాధి హామీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, మే30, ప్రజాజ్యోతి:** మండలంలోని కొప్పురాయి, బోడు పంచాయతీలలో ఉపాధి హామీ పథకం కూలీల కు రాజరామ్ తండ కూలీలకు బొచ్చాలు 100, గడ్డ పారలు 60, బోడు కూలీలకు బొచ్చాలు 100, గడ్డ పారలు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేదలకు మంచి వరమని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రోజు ప్రతి కూలీకి 307/–రూపాయలు పనినీ కచ్చితంగా కొలతల ప్రకారం పనిచేయాలని వారు తెలిపారు. మండలంలో బోరు బావి ఉన్న ప్రతి రైతు కచ్చితంగా విధిగా ఫారం పాండ్ పనులు వారి భూముల్లో నిర్మించుకోవాలని ఆర్థికంగా వారి జీవితాలు పురోగతి చెందాలని ఆకాంక్షించారు. మండలంలో ప్రతి ఆసక్తిగల రైతులు వారి భూములలో మునగ సాగు, పండ్ల తోటలు పెంపకం చేప పిల్లల పెంపకం పశువులకు మేకలకు షెడ్లు ఉపాధి హామీ నుంచి ఇస్తున్నందున వాటిని సద్వినియోగం

మిగతా 2 లో...

## ప్రభుత్వ వైద్యశాలలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపహాడ్,మే30, ప్రజాజ్యోతి :** విద్య, వైద్యరంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం బూర్గంపాడు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రూ.2కోట్ల 70లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. సామాజిక ఆరోగ్య



కేంద్రంలోని వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆసుపత్రి వచ్చే వారికి సకాలంలో వైద్యం అందించాలని సూచించారు. రోగులకు అన్ని రకాల వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందేలా అధునాతన

మిగతా 2 లో...

## గిరిజన యువతికి ప్రాణదానం చేసిన వైద్యసిబ్బంది

- ఎమ్మెల్యే తెల్లం అభినందన

**భద్రాచలం, మే 30, ప్రజాజ్యోతి :** రెండు నెలల పాటు భద్రాచలం ఇన్సెంటివ్ కేర్ యూనిట్లో చికిత్స అందించి పురుగులమందును సేవించిన ఓ గిరిజన యువతికి భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ప్రాణం పోశారు. చర్ల మండలం లక్ష్మీనగరానికి చెందిన 22 ఏళ్ల మడకం శిరీష మోనో కోట్రోఫాస్ క్రిమిసంహారక మందును రెండు నెలల క్రితం(ఏప్రిల్ 1) తాగడంతో చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తీసుకువెళ్లారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమించగా ఆమెకు ఊపిరితిత్తుల



వైద్యులు జగదీష్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది రెండు నెలల పాటు వెంటిలేటర్పై చికిత్స అందించి ఆ యువతి ప్రాణాలు కాపాడారు. ఆమెను డిశ్చార్జ్ చేసే క్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆసుపత్రిని సందర్శించి చికిత్స అందించిన వైద్యులు జగదీష్, వైద్యసిబ్బందిని అభినందిస్తూ మెరుగైన సేవలు అందిస్తున్న సూపరింటెండెంట్ రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బందితో

మిగతా 2 లో...

## గిరిజన యువతికి ప్రాణదానం చేసిన వైద్యసిబ్బంది

(మొదటి పేజీ తరువాయి...)



పాటు భద్రాచలం ఏరియా వైద్యశాల వైద్యులను కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, డీసీహెచ్ఎస్ రవిబాబులు సైతం అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో రోగుల పట్ల అంకితభావంతో పనిచేసి మెరుగైన వైద్యసేవలందించాలని సూచించారు. వైద్య బృందానికి బాధితు రాలి తండ్రి రమేష్ నా కుమా ర్తెకు వైద్యం అందించి పునర్జన్మ ఇచ్చారని ఏమిచ్చినా మీ రుణం తీర్చుకో లేనిదని చర్ల, భద్రాచలం వైద్యబృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పంపిణీ



(మొదటి పేజీ తరువాయి...)

చేసుకోవాలని రైతులను కూలీలను కోరారు. ప్రతి శ్రామికుడు ఖచ్చితంగా ఇన్సూరెన్స్ పథకాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి ఇంకుడు గుంటలు నిర్మాణాలు రోడ్లకు ఇరువైపులా కార్యాలయము నందు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి .ముత్తయ్య , ఏపీఓ కాళంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య కార్యదర్శిలు సంజీవ్, లక్ష్మణ్ సాంకేతిక సహాయకులు ఈశ్వరి చంద్మల్ సురేష్, క్షేత్ర సహాయకులు తులసి రామ్, భద్రం, పూర్ణ చందర్, వెంకయ్య, నరేష్, లకన్, భద్రయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు రైతులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి...)

భవన నిర్మాణాన్ని ఆరు నెలలలోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రాల్లోని రోగులతో ఆప్యాయతగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శిరీష, ఎంపీడీవో జమలారెడ్డి, ఆర్ అండ్ బి డిఈ సతీష్, ఆసుపత్రి సూపర్డెంట్ ముక్కంటేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రోశిరెడ్డి, మండల నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి, భజన సతీష్, భజన ప్రసాద్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లాభదాయక వ్యవసాయానికి ప్రభుత్వం చేయూత

(మొదటి పేజీ తరువాయి...)

మోసపోకుండా వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకుంటూ వ్యవసాయాన్ని అభివృద్ధి పరుచుకోవాలన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న భవనాల పనులను పరిశీలించి, క్యాంపు కార్యాలయంలో పలువురుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, రేమల్లా కేదార్నాథ్ , మిండా హరిబాబు, అల్లూరి వెంకట రామరావు, సీఈఓ విజయ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో జూన్ 1 నుండి వనమహోత్సవం

(మొదటి పేజీ తరువాయి...)

సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. ఈ ఏడాది 675 హెక్టార్లలో 40 లక్షల మొక్కలను నాటి సంరక్షించాలని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి బిందువు – జల సింధువు కార్యక్రమం ప్రగతి, అలాగే వన మహోత్సవం కోసం ఏర్పాట్లపై ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, అటవీ, పర్యావరణ శాఖలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఏరియాల వారీగా వన మహోత్సవ లక్ష్యాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని ప్రతి ఏరియాలో ఉత్సాహంగా నిర్వహించాలని, కార్మికులు, స్థానికులు పాల్గొనేలా చూడాలని సూచించారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా భూగర్భ జలాల పెంపుదలకు సంస్థ చేపట్టిన నీటి బిందువు–జలసింధువు కార్యక్రమం పై కూడా ఆయన సమీక్షించారు. సింగరేణి ప్రాంతంలో మొత్తం 62 మినీ చెరువులను తవ్వాలని నిర్ణయించగా వీటిలో ఇప్పటికే 48 చెరువుల నిర్మాణం పూర్తవడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇంకా మిగిలిన మినీ చెరువుల నిర్మాణం వారం లోగా పూర్తి చేయాలని కోరారు. ఇప్పటికే ఆయా ఏరియాల్లో ఉన్న చెరువుల్లో 43 చెరువుల్లో పూడికతీత పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా ఇందులో 25 చెరువుల్లో పనులు పూర్తయినట్లు ఏరియా అధికారులు వివరించారు. వీటిని స్థానిక ప్రభుత్వ యంత్రాంగాన్ని




సమన్వయం చేసుకుంటూ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వీటిని పూర్తి చేయడం ద్వారా సింగరేణి ఆధ్వర్యంలో 105 నూతన చెరువుల నిర్మాణం, పూడికతీత చేసినట్లు అవుతుందని, ఇది అతి పెద్ద సామాజిక ప్రయోజన కార్యక్రమంగా నిలిచిపోతుందన్నారు. వర్షాకాలంలో కొత్తగా ఏర్పాటు చేసిన చెరువుల్లో నీరు చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలని, నీటి నిలువ గరిష్టంగా ఉండేలా చూడాలని సూచించారు. పనుల్లో నాణ్యత ఉండాలని, చెరువు కట్టలు పటిష్టంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో 105 చెరువులను స్వయంగా పరిశీలిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ పిపి ,పా కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవెంట్ ఎస్.డి.ఎం.సుభాని, సింగరేణి అటవీశాఖ సలహాదారులు మోహన్ పరిగేన్, జీఎం సీపీపీ ఎ.మనోహర్, జీఎం(ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్రీ) సైదులు ఇంకా వివిధ విభాగాల అధికారులు, ఏరియాల నుంచి జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## సారు సర్కారే బావుంది

- ఈ ప్రభుత్వం చెప్పింది ఏది చేస్తా లేదు
- మాజీ ఎమ్మెల్యే మెచ్చాతో మహిళల మాటా మంతి
- ఓపిక పట్టండి మళ్లీ అధికారంలోకి వస్తున్నాం.. మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**అశ్వారావుపేట, మే 30, ప్రజాజ్యోతి:** ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన ఏ మాట చేస్తా లేదు గత సార్ సర్కారే బావుందంటు.. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో మహిళలు మాట మాట కలిపారు.. అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా శుక్రవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో ఓ దైవ కార్యక్రమములో పాల్గొన్నందుకు వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న మహిళలను చూసినా ఆయన కాసేపు వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా మహిళలు మెచ్చాతో గత ప్రభుత్వంలో పోడుభూమి పట్టాలి ఇచ్చి ప్రతి సంవత్సరం రెండుసార్లు రైతుబంధు బ్యాంక్ లో జమ చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కసారి కూడా రైతు బంధు



వేసిన పాపాన పోలేదన్నారు. మహిళలకు రూ.2500, రూ .4 వేల పెన్షన్ తో పాటు అనేక విషయలలో ఈ ప్రభుత్వం తాస్సారం చేస్తుందని మరల రాష్ట్రంలో కెసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని కొద్దికాలం ఓపిక పట్టాలని మెచ్చా వారితో అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీ రామమూర్తి సీనియర్ నాయకులు రాజమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రామాలయంలో అభయ ఆంజనేయ స్వామి శిలా విగ్రహ ప్రతిష్టకు అంతా సిద్ధం



**అన్నపురెడ్డిపల్లి,మే 30, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల సీతారామ చంద్రస్వామి వారి దేవాలయం నందు శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి శిలా విగ్రహ ప్రతిష్ట భాగంగా శుక్రవారం ఉదయం నుంచి గోపూజ, రాత కాల అర్చన, మూల మంత్ర అనుష్టనాములు,మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము, రుద్ర హోమము,శ్రీ లక్ష్మీ గణపతి హోమం, శిలా విగ్రహ అభిషేకం అనంతరం మధ్యాహ్నం గ్రామోత్సవం ఊరేగింపు, సాయంత్రం సామూహిక కుంకుమార్చనలు కార్యక్రమాలు జరిగినాయి. రామాలయం భక్త బృందం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా ఏర్పాటు చేయడం జరిగినది. అధిక సంఖ్యలో హనుమాన్ చాలీసా కార్యక్రమంలో మహిళా భక్తులు గ్రామ, పెద్దలు పాల్గొన్నారు. సీతారామచంద్ర స్వామి వారికి పండితులు మహా నైవేద్యము, హారతులు ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం 08:19 నిమిషాలకు శ్రీ అభయ ఆంజనేయ స్వామి శిల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిగే కార్యక్రమంలో అధిక సంఖ్యలో రామభక్తులు,గ్రామ ప్రజలు పాల్గొనాలని కోరుకుంటూ రామాలయం కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మండల వ్యవసాయాధికారి అరుణ్ బాబు



**ములకలపల్లి, మే 30, ప్రజాజ్యోతి:** వ్యవసాయ అనుబంధ రంగాల పై దృష్టి సారించి లాభాల బాటలో పయనించేలా రైతులలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో ప్రొపె సర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నేడు ములకలపల్లి రైతు వేదిక నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని స్థానిక వ్యవసాయ అధికారి అరుణ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను అధిగమించేందుకు శాస్త్రవేత్తలు, అధికారులు సూచనలు సలహాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. యూరియా, రసాయన ఎరువుల వాడకం తగ్గించి, నేల తల్లి ఆరోగ్యం కాపాడానికి, వివిధ పంటలతో నీటి ఆదా, ప్రత్యామ్నాయ పంటలు, చెట్ల పంపకం లాంటి అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన రైతులను కోరారు.

# ఏజెన్సీలో"ప్రత్యేక చట్టం" చేయాలి ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు



**భద్రాచలం ,మే 30, ప్రజాజ్యోతి :** ఏజెన్సీలో"ప్రత్యేక చట్టం" చేయాలని ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు అన్నారు . శుక్రవారం ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా ఆర్గనై జింగ్ కార్యదర్శి కలం సత్యనారాయణ ఆధ్వర్యంలో భద్రాచలం రాజుపేట కాలనీ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల కొర కు జివో. ఎంఎస్. నెం:3 మాదిరిగానే "ప్రత్యేక చట్టాన్ని" తీసుకురావడానికి ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం శుభసూచకమన్నారు. అదే మాదిరిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 1986, 2020ని అనుసరించి ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో లోకల్ క్యాడర్ నందు ఆదివాసులకు ఉద్యోగ కల్పనకు " ప్రత్యేక చట్ట " రూప కల్పనకు ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశ ఏర్పాటుకు ప్రభుత్వ అధికారులను ఆదేశించి, ప్రత్యేక చట్టం తీసుకురావడానికి ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ తీర్మానం చేసి, రాష్ట్ర అసెంబ్లీ ఆమోదంతో "ప్రత్యేక చట్టం" తీసుకు రావాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు . రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ,ఉపాధ్యాయుల డిఏలు, పిఆర్సిని వెంటనే ప్రకటించాని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న గ్రేడ్ –2భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అఫ్ గ్రేడేషన్ ప్రక్రియకు ప్రత్యేక చొరవ చూపాలని, అప్గ్రేడ్ అయిన కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు ఉపాధ్యాయ , బోధనేతర సిబ్బంది పోస్టులు మంజూరు చేసి నియమకాలు చేపట్టాలని, దరఖాస్తు చేసిన జిపిఎఫ్, టిఎస్ జిఎల్ఐ లోన్లను క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర కార్యదర్శి కొమరం నాగయ్య, కారం గాంధీ,కొర్స చిట్టిబాబు, భద్రాచలం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేసు వెంకటేశ్వర్లు , సోడి శ్రీదేవి , వాసం ఆదినారాయణ (దుమ్ముగూడెం మండల ఏటిఏ అధ్యక్షుడు), సోడి రాంబాబు, మెస్ వసంతరావు, వట్టం శ్రీనివాసరావు, మట్ట వెంకటేశ్వర్లు, జగిడి వెంకటేశ్వరరావు, సోయం రమేష్ బాబు, పెనుబల్లి రమేష్, సవలం వసంతరావు, గుండి చలపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## మహా గర్జన పోస్టర్ ఆవిష్కరణ



**ఇల్లందు, మే 30, ప్రజాజ్యోతి :** కొత్తగూడెంలో జూన్ 8న జరుగు మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో సుభాష్ నగర్ లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ కోసం జరుగుతున్న ఈ మహాగర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు పండగ ప్రసాద్, తమిదల బిక్షం, జాన్ బాబు, రాములు, గడ్డి శ్రీను, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## మదరెథెరిస్సా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**భద్రాచలం టౌన్,మే 30(ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణంలోని రెడ్ క్రాస్ బ్లడ్బ్యాంకులో మదరెథెరిస్సా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం తలసేమియా, సికిల్సెల్ ఎనీమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని శ్రీసురక్ష ఆసుపత్రి డైరెక్టర్, క్రిటికల్ కేర్ వైద్యనిపుణులు అక్కినేని లోకేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తలసేమియా, సికిల్సెల్ ఎనీమియా బాధితులకు రక్తం అందించడం కోసం ఏజెన్సీలో మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాల పట్ల అభినందనలు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మ ప్రసాదించడం ఒక్క రక్తదానంతోనే సాధ్యమవుతుందన్నారు. రక్తదాన శిబిరంలో రక్తదానం –చేసిన రక్తదాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసా పత్రాన్ని, షీల్డ్లను అందజేశారు. ఆరోగ్యంతో ఉన్న ప్రతిఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు కొప్పుల మురళి, రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు సూర్య నారాయణ, టెక్నీషియన్లు ఆదినారాయణ, పార్థు, ప్రమోద్, ట్రస్టు నిర్వాహకులు పానెం లక్ష్మినారాయణ, చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, సాయికుమార్, చందు, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు న్యాయం చేయాలని వినతి



**ఇల్లందు, మే 30, ప్రజాజ్యోతి :** మండలంలోని 549, 550, 588 సర్వే నెంబర్ల పరిధిలో ఉన్న రైతులకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం ఆ ప్రాంతవాసులు తహశీల్దార్ కోట. రవికుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు మాట్లాడుతూ విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని పూసపల్లి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూమిని గత 70 సంవత్సరాలుగా తాతల తండ్రుల కాలం నుండి సాగుచేసుకుంటున్నాన్నారు. గతంలో పలు మార్లు జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తహశీల్దార్, ఫారెస్ట్ అధికారులకు పట్టాల కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. దీనివల్ల కొంత జాప్యం జరగడం వల్ల పట్టాలు తీరని అన్యాయం చేశారన్నారు. అదేవిధంగా గత 2 నెలల క్రితం రెవెన్యూ అధికారులు సాగు చేసుకుంటున్న రైతులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని, మాకు చదువు రాకపోవటం వలన అధికారులు ఇచ్చిన పత్రాలకు సమాధానం ఇవ్వలేకపోవడంతో సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములను పునః పరిశీలన చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. గతంలో జెకె5 ఓసి విస్తరణ కోసం భూసేకరణలో భాగంగా ఈనెల 24న నిర్వహించిన గ్రామ సభలో నిర్వాసితులు, గిరిజనులకు రెవెన్యూ, అటవీ భూమి అయినా కానీ పట్టాలు ఉన్న లేకున్నా సాగులో ఉంటే పరిహారం చెల్లిస్తామని అప్పటి ఆర్డిఓ శిరీష చెప్పారని తెలిపారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## ఆర్వార్ రోస్టర్ పాయింట్లను పరిశీలించిన అధికారులు



**ఇల్లందు , మే 30, ప్రజాజ్యోతి :** సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆఫీస్ నందు శుక్రవారం సింగరేణి ఇల్లందు ఏరియా జిఎం , చీఫ్ లైజన్ ఆఫీసర్ వి కృష్ణయ్య , కొత్తగూడెం కార్పొరేట్ లైజ న్ ఆఫీసర్ కే హతి రాం సింగరేణి ఎస్ టి పి పవర్ ప్లాంట్ డీజిఎం డి పంతులా , ఎస్టి ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి నాగేశ్వరావు , రాంబాబు సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీలో అమలు పరచబడుచున్న ఆర్వార్ రోస్టర్ పాయింట్లను పరిశీలించారు. అదేవిధంగా గతంలో జరిగిన రిక్రూట్మెంట్లో ఇప్పుడు జరిగే రిక్రూట్మెంట్లలో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పక్కద్భందీగా అమలు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలిరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ కే సునీల్ కుమార్, వారి సిబ్బంది అన్ని అంశాలను కమిటీ వారికి వివరించారు. స్థానిక సింగరేణి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు డీ పూల్ సింగ్ కూడా పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ కవచా లంకరణ



**భద్రాచలం కల్చరల్ , మే 30, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారికి శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కళ్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## నిబంధనల మేరకే విత్తనాలు విక్రయాలు జరగాలి



**ఇల్లందు, మే 30, ప్రజాజ్యోతి :** ప్రభుత్వ నిబంధన మేరకే విత్తనాల విక్రయాలు జరపాలని, లేనియెడల కఠిన చర్యలు తప్పవని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను హెచ్చరించారు. శుక్రవారం ఇల్లందులోని పలు ఫెర్టిలైజర్స్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యాపారి తప్పనిసరిగా స్టాక్ బుక్, విత్తనాల క్రయవిక్రయాలకు సంబంధించిన రికార్డును తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. రైతులకు నష్టం జరిగే విత్తనాలను అమ్మవద్దని సూచించారు. విత్తన దుకాణాలలో లైసెన్స్, విత్తన అమ్మకాల పర్మిషన్ కాపీ ఫార్మ్ సీ, గత సంవత్సరం అమ్మకాలు జరిపిన విత్తనాలు షాప్ లో ఉంచి అమ్మవద్దని కోరారు. రైతులకు అమ్మిన ప్రతి విత్తన ప్యాకెట్ల వివరాలు, విత్తన ప్యాకెట్ల లాట్ నెంబర్, తయారీ తేదీ వివరాలు సరిగ్గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ సూర్య, మండల వ్యవసాయ శాఖ అధికారి సతీష్ పాల్గొన్నారు.

## నకిలీ వ్యవసాయ ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- మండల వ్యవసాయ అధికారి శంకర్

**బూర్గంపహాడ్,మే30, ప్రజా జ్యోతి :** వ్యవసాయానికి సంబంధించిన విత్తనాలు, ఎరువులు, మందులు, నకిలీవి అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి శంకర్ అన్నారు. బూర్గంపాడు మండల పరిధిలోని పలు ఫెర్టిలైజర్ షాపులను ఆయన శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులలో గోదాములలో నిలువ ఉన్న వ్యవసాయ ఉత్పత్తులను, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి రసీదులు లేకుండా వ్యవసాయ ఉత్పత్తులు అమ్మితే చర్యలు తీసుకుంటామని నకిలీ ఎరువులు, విత్తనాలు, మందులు, అమ్మితే షాపులు సీజ్ చేసి షాపు యజమానుల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# పిల్లలకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమే

- సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు లో ఏజి ఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్







**కొత్తగూడెం సింగరేణి, మే 30, ప్రజాజ్యోతి :**సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, ఫుట్ బాల్, వాలీబాల్, ఉషు /కరాటే, డ్రాయింగ్ మొదలగు వివిధ క్రీడా విభాగాలలో తేదీ 26.04.2025 నుండి 29.05.2025 వరకు జరిగిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఏజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి, సృజనాత్మ కు,శారీరక ధృడత్వానికి క్రీడలు కూడా ఎంతో అవసరమని ఇందుకై సింగరేణి సంస్థ ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇక్కడ నేర్చుకున్న ఈ క్రీడలను ఎప్పుడు ఆడుతూ చదువు తో పాటు క్రీడలలో కూడా రాణించాలని తెలిపారు. అనంతరం సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో పాల్గొన్న పిల్లలకు సర్టిఫికెట్ల తో పాటు స్పోర్ట్స్ ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం (ఏఐటీయూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.పితాంబర రావు, సీనియర్ పిఓ & స్పోర్ట్స్ మేనేజర్ టి.శ్రీనివాస రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్ నెట్, శిక్షకులు, బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక రైతు ఆత్మహత్య



**టేకులపల్లి,మే30,ప్రజాజ్యోతి:** ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యవసాయ రైతు కూలి గురువారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రేగులతండలో చోటుచేసుకుంది.శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండ లంలోని రేగులతండ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ ఇస్లావత్ రామ(36) ఆర్థిక ఇబ్బందులతో గత రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిన మృతుడు రేగులతండా ప్రభుత్వ పాఠశాల కిచెన్ రూమ్ పైన గల ఇనుప రాడ్ కు భార్య చున్నీతో ఉరి వేసుకొని మృతి చెందాడు అని పోలీసులు తెలిపారు. మృతుడి భార్య ఇస్లావత్ హరిత ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు ఎస్సైఎ.రాజేందర్ తెలిపారు.

# నిందితుడిపై పోక్సో కేసు

**టేకులపల్లి,మే30,ప్రజాజ్యోతి:** మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన నిందితుడిపై పోలీసులు ఫోక్సే కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్ కు తరలించారు. పోలీసులు తెలిపి వివరాల ప్రకారం ఓ గ్రామానికి చెందిన17సంవత్సరాల బాలికపై అదే గ్రామానికి చెందిన యువకుడు లైంగిక దాడి చేసిన సంఘటనలో నిందితుడిని పోలీసులు పట్టుకొని ఫోక్సే కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ప్రధాన వేడుకలు

- ముఖ్య అతిథిగా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్
- రాష్ట్ర అవతరణ దినోత్సవ ప్రధాన వేడుకల గోడ పత్రికను ఆవిష్కరించిన డైరెక్టర్ (పా) & పి&పి



**కొత్తగూడెం సింగరేణి, మే 30 ప్రజాజ్యోతి :** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో జూన్ 2వ తేదీన అత్యంత ఘనంగా జరిగే 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల వివరాలు, సంబురాలలో పాల్గొనే ప్రముఖ సినీ, టీవి కళాకారుల ప్రదర్శనల గురించి తెలిపే గోడపత్రికను శుక్రవారము డైరక్టర్ (పా) & (పి&పి) కే.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సంధర్భముగా డైరక్టర్ డైరక్టర్ (పా) & (పి&పి) కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 136 సంవత్సరాల ఘన చరిత్ర గల సింగరేణి సంస్థ జూన్ 2 వ తేదీన 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకముగా కోల్ బెల్ట్ లోని అన్ని ఏరియాలలో నిర్వహిస్తున్నామని అందులో భాగముగా కొర్పోరేట్ ఏరియా ఆధ్వర్యం లో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు వైభవముగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ వేడుకలకు సింగరేణి సంస్థ సి&ఎండి ఎన్.బలరామ్ ముఖ్య అతిధి గా పాల్గొంటారని, ఈ వేడుకలలో ముందుగా ఉదయం 8.00 గంటలకు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు జాతీయ జెండా ఆవిష్కరించటం జరుగుతుంది అని, అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ప్రకాశం స్టేడియం నుండి కొత్తగూడెం బస్ స్టాండ్ సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో అమరులైన తెలంగాణ వీరులకు నివాళులు అర్పించటం జరుగుతుంది అన్నారు. అనంతరం సింగరేణి సంస్థ సి&ఎండి ఉదయం 9.15 నిమిషాలకు ప్రకాశం స్టేడియం నందు పతాక ఆవిష్కరణ చేయడం జరుగుతుంది అని, తదుపరి ఎస్&పిసి స్కౌట్స్ & గైడ్స్ వారు సమర్పించే గౌరవ వందనం స్వీకరించి వారి అమూల్యమైన సందేశం ఇస్తారని, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటలకు ప్రకాశమ్ స్టేడియం నుండి కొత్తగూడెం బస్ స్టాండ్ సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో అమరులైన తెలంగాణ వీరులకు నివాళులు అర్పించటం జరుగుతుంది అన్నారు. అదే విధముగా సాయంత్రం 7 గంటల నుండి ప్రకాశం స్టేడియం నందు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ఈ కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రీయ నృత్యకళాకారిణి సీతాప్రసాద్ బృందంచే క్లాసికల్ డాన్స్, ప్రముఖ సినీ గాయనీ గాయకులు అనుదీప్, మమన్ & సాహితి చాగంటి టీంచే గొప్ప సినీ మ్యూజికల్ నైట్, ఈటీవీ జబర్దస్త్ ఫేమ్ కెవ్వు కార్తీక్& నెల్లూరు బ్రదర్స్ హరిబాబు టీమ్ చే అద్భుతమైన కామెడీ, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ రాజు మిమిక్రీ ప్రదర్శన, ఈటీవీ డీ టీం డాన్స్ గోవిందా బృందం చే డాన్స్ ప్రదర్శన, ఫుట్ బాల్ ప్రదీప్ చెన్నె చే ప్రత్యేక ప్రదర్శన, ఈ కార్యక్రమాలలో ప్రముఖ యాంకర్ స్వరూప పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని సింగరేణీయులు కొత్తగూడెం పట్టణ , పరిసరప్రాంత ప్రజలు తిలకించి విజయవంతం చేయగలరని డైరక్టర్ (పా) & (పి&పి) కే.వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) ఐఆర్ & పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఏజీఎం (పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం జికే.కిరణ్ కుమార్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కె.వరప్రసాద రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు ఎంసి.పోస్ నెట్,సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పలువురికి వీడ్కోలు కార్యక్రమం

**ఆళ్ళపల్లి.మే30.ప్రజాజ్యోతి** మండలంలోని పునీత పౌలు, పేతుర్ల దేవాలయ ఆర్సియం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు ఆరేండ్లుగా విచారణ పరిధిలోని, మర్కోడు, జిన్నెలగూడెం, గుండాల, ఆళ్లపల్లి గ్రామాల్లోని క్రైస్తవ భక్తులకు యేసు సువార్తను ప్రకటించి, ఖమ్మం మేత్రాసనకు బదిలీ కావడం, మద్రాస్ నుండి, యేసు తిరు హృదయ సభ విచారణ రెవరెండ్ ఫాదర్ జేసు ప్రసాద్ స్థానిక ఆళ్లపల్లి విచారణకు నూతనంగా బాధ్యతలు చేపట్టడం జరిగిందని, ఖమ్మం రోమన్ కతోలిక మిషన్ మేత్రాసన వికార్ జనరల్, దానవాయి గూడెం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ తప్పేట శౌరి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పలువురి గురువుల ఆధ్వర్యంలో దివ్యబలి పూజను సమర్పించారు. వీడ్కోలు, స్వాగతం కార్యక్రమాలకు చెన్నె నుండి ఫాదర్స్ జయానంద్, సుందర్, రవి, డీకెన్ బ్రదర్స్ సతీష్, నవీన్ల ఆధ్వర్యంలో సమిష్టి దివ్యబలి పూజను సమర్పించారు. అదేక్రమంలో స్థానిక డిఎస్ఎస్ సుపీరియర్ సిస్టర్ మేరీశాంతాల్ నల్గొండ జిల్లాకు బదిలీ కావడం జరిగిందని, పోలీస్ కానిస్టేబుల్ ముత్తమాల శ్రీనివాసరావు పూజ దంపతులు అన్నపురెడ్డిపల్లి ఠాణాకు బదిలీ కావడంతో సంఘస్తులు పలువురికి పట్టు శాలువలతో సత్కరించి, సన్మానించడం జరిగిందని ఉమ్మడి ఖమ్మం జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్ తెలిపారు. అనంతరం వికార్ జనరల్ ఫాదర్ శౌరి మాట్లాడుతూ..గత 6 సంవత్సరాలుగా మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఆళ్లపల్లి విచారణలోని పలు గ్రామాల్లోని ఏసుక్రీస్తు సువార్తను విరామం లేకుండా ఆధ్యాత్మికంగా సేవలు అందించడంతో మండలవ్యాప్తంగా పలు గ్రామాల్లోని క్రైస్తవ భక్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సన్మాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారని తెలిపారు. దేవునిలో ఆత్మీయ ఎదుగుదలతో సువార్త ఆరాధన కార్యక్రమాల్లో ఉల్లాసంగా పాల్గొనేలా తాను ఎంతో కృషి చేయడం, అభివృద్ధి పరచడంలో శభాష్ అనిపించుకుంటూ ఖమ్మం మేత్రాసనకు బదిలికావడం ఎంతో శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ సిస్టర్స్ సుపిరియర్ మేరీ శాంతాల్, దామరిస్, ప్రిన్సిపాల్ మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్, ఉపదేశి కిరణ్, నాగేశ్వరరావు, సంఘ నాయకులు నాగేశ్వరరావు, రామ్మూర్తి, రాంబాబు, సత్యం చారి, మహేందర్, యూత్ ఇందు కుమార్, జీవన్, నవీన్, భరత్, మహిళలు సులోచన, లలిత,రుక్మిణి,సునీత,మంగ, రమణ, రాణి, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా వార్షికోత్సవం

- జ్ఞాన సాయిబాబాకి లక్ష పుష్పార్చన
- ప్రత్యేక అభిషేకాలు, పూజలు భారీగా హాజరైన భక్తులు





**అశ్వారావుపేట, మే 30, ప్రజాజ్యోతి:** నియోజకవర్గ కేంద్రంలోని జంగారెడ్డిగూడెం రోడ్డులో కొలువుతీరి ఉన్న శ్రీ జ్ఞాన సాయిబాబా మందిర 21వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు మేలుకొలుపుతో ప్రారంభమై 5:15గంటలకు కాకడ హారతి 7:30 గంటలకు శతకటాభిషేకం 9 గంటలకు బాబాకు చందనం సమర్పించి పన్నీరుతో అభిషేకాలు చేశారు. 11:30 గంటలనుండి మల్లెపువ్వులు,చామంతి,లిల్లి, కనకంబ్రాలు వంటి పువ్వులతో లక్ష పుష్పార్చనతో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు భారీగా పాల్గొని బాబా ప్రసాదాన్ని స్వీకరించారు. రాత్రి 7 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా ఉత్సవమూ ర్తిని పల్లకిలో కూర్చుండబెట్టి గ్రామోత్సవం( పల్లకీ సేవ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి సేవా సమితి అధ్యక్షులు పంబి హరిబాబు, ప్రధాన కార్యదర్శి మంగదొడ్డి మురళి కృష్ణ, సేవా సమితి సభ్యులు కేథ ధనరాజు, ముళ్ళపూడి సూరిబాబు, విమలా శ్రీదేవి, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, పృద్వి,రాజేష్,రాజేంద్ర, రమాదేవి ,పావని ,లక్ష్మి,తిరుపతమ్మ, బమ్మిడి అప్పారావు, శాంతకుమారి,వెంకటేశ్వరరావు, మల్లిక, కోనేరు మురళీ కృష్ణ, కర్నాటి శ్రీనివాసరావు, కట్టా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.